క్లుప్తంగా

రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న తహసీల్దార్ ఆదిమహేశ్వరరావు

మునగపాక: రెవెన్యూ సదస్సులను రైతులు సద్వి నియోగం చేసుకోవాలని తహసీల్దార్ ఎస్.ఆది మహేశ్వరరావు కోరారు. మండలంలోని గణ పర్తిలో సోమవారం నిర్వహించిన రెవెన్యూ సద స్సులో రైతుల నుంచి ఆయన దరఖాస్తులు స్వీక రించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లా డుతూ రీ–సర్వేలో జరిగిన లోపాలను సవరిం చేందుకు ఇటువంటి సదస్సులు దోహ దపడతా యన్నారు. రైతుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. సర్పంచ్ చదరం నాయుడు, రైతులు రామనాగేశ్వరరావు, కాళ్ల చంద్రమోహన్, మారిశెట్టి వెంకటరమణ, అప్ప లనాయుడు, సీతారామ్, డీటీ పడాల్, తదిత రులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల విక్రయాలు



మునగపాకలో ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల అమ్మకాలు చేస్తున్న మహిళలు

మునగపాక: ఎటువంటి రసాయనాలు విని యోగించకుండా ప్రకృతి వ్యవసాయం ద్వారా సాగుచేసిన కూరగాయల అమ్మకాలను మునగ పాకలో సోమవారం ప్రారంభించారు. గణప ర్తికి చెందిన పలువురు మహిళలు గతంలో అన కాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద తాజా కూరగాయల అమ్మకాలు చేపట్టేవారు. దీనిలో భాగంగా మునగపాక మండల కార్యాలయం వద్ద కూడా ప్రతి సోమవారం అమ్మకాలు చేసేం దుకు ముందుకొచ్చారు. టమాటా కిలో రూ.60, ఉల్లి రూ.50, కీరదోస రూ.40, బంగా ళాదుంప రూ.35, కాకర రూ.40, బీరకాయ రూ.50, చిక్కుడు రూ.80 వరకు అమ్మకాలు చేస్తున్నారు.

ఉత్తమ ఉపాధ్యాయినికి సత్కారం



ఉత్తమ టీచర్‌ను సత్కరిస్తున్న తోటి ఉపాధ్యాయులు

ఎస్.రాయవరం: జిల్లా ఉత్తమ ఉపాధ్యాయి నిగా ఎంపికైన ధర్మవరం అగ్రహారం పాఠశాల ఇంగ్లిష్ టీచర్ సీహెచ్.విమాలాదేవిని సోమవారం జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సహచర ఉపాధ్యాయులు సత్క రించి అభినందిచారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బి.శ్రీనివాసరావు, ఉపా ధ్యాయులు గారా ప్రకాష్, లలితాంబ, కుసుమ కుమారి, కరుణ, అరుణ, ఆర్.అప్పలనా యుడు, తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్‌లో రైతులకు తప్పని నిరాశ



అప్పలరాజు

నక్కపల్లి: రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ప్రవేశపెట్టిన బడ్జెట్ రైతులకు నిరాశ కలిగించిందని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం.అప్పలరాజు విమ ర్శించారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ పెట్టుబడి సాయం, ఇన్‌పుట్ సబ్సిడీకి బడ్జెట్‌లో నిధులు కేటాయించకపోవడం, ఎప్పటి నుంచి అమలు చేస్తారో ప్రకటించకపోవడం దారుణమన్నారు. పెట్టుబడి సాయానికి రూ.10వేల కోట్లు అవ సరం కాగా కేవలం రూ.4 వేల కోట్లే కేటాయిం చడం సిగ్గుచేటన్నారు.

ఖరీఫ్ సీజన్ పూర్తయిందని కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలు కోసం ప్రజలు ఎదురు చూస్తున్నార న్నారు. ఖరీఫ్ సీజన్‌లోనే పెట్టుబడి సాయం అందించాల్సి ఉందన్నారు. సీజన్ ముగుస్తున్న ఇంత వరకు ఒక్కపైసా కూడా విడుదల చేయలేదన్నారు. వ్యవసాయ అనుబంధ రంగా లకు గతేడాది బడ్జెట్ కన్నా రూ.18 వేల కోట్లు తక్కువ కేటాయించారని ఆరోపించారు. ఉత్త రాంధ్ర ప్రాజెక్టులకు బడ్జెట్‌లో మొండి చేయి చూపించారన్నారు. గ్రామీణాభివృద్ధికి సైతం గతంలో కంటే రూ.400 కోట్లు తగ్గించేశారని ధ్వజమెత్తారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలకు సరిపడా నిధులు బడ్జెట్‌లో కేటాయించకపో వడం దారుణమన్నారు.

వంతెన లేక.. అవస్థలు తీరక

- ఉప్పుటేరుపై ఏళ్ల తరబడి పడవ ప్రయాణం
- బ్రిడ్జి కోసం 24 గ్రామాల ప్రజల ఎదురుచూపులు





పెంటకోట, రాజవరం గ్రామాల మధ్య ఉన్న ఉప్పుటేరు (ఇన్‌సెట్) ప్రమాదం అని తెలిసినా పడవపై ప్రయాణం సాగిస్తున్న మత్స్యకారులు, తదితరులు

పాయకరావుపేట: మండలంలో తీర ప్రాంత గ్రామాలైన పెంటకోట, రాజవరం గ్రామాల మధ్య ఉన్న ఉప్పుటేరుపై వంతెన లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఏళ్ల తరబడి ప్రమాద కర స్థితిలో పడవ ప్రయాణమే దిక్కవుతోంది. ఇక్కడ వంతెన నిర్మిస్తే మండలంలోని 24 గ్రామాల ప్రజల రాకపోకలకు సులభతరమవుతోంది. మండ లంలో తాండవ నదికి ఇరువైపులా గ్రామాలు ఉన్నాయి. కొన్ని గ్రామాలకు వెళ్లాలంటే పాయకరా వుపేట నుంచి తాండవ నదిపై ఉన్న బ్రిడ్జి ద్వారా తుని పట్టణం నుంచి వెళ్లాల్సి ఉంటుంది. దీంతో ఆయా గ్రామాల ప్రజలకు ప్రయాణం దూరాభా రమవుతోంది. తాండవ నదికి అవతల వైపున ఉన్న శ్రీరాంపురం, పెదరాంభద్రపురం, కేశవరం, వెం కటనగరం, పాల్మన్‌పేట, కుమారపురం, రాజగో పాలపురం, రాజానగరం, గజపతినగరం, పెద్దూరు రత్నయ్యమ్మపేటకు చెందిన గ్రామస్తులు తీర ప్రాంత గ్రామామైన పెంటకోటకు గానీ, మైరెన్ పోలీస్ స్టేషన్‌కు గానీ, నక్కపల్లి మండలం గునిపూడి, డీఎల్‌పురం, బంగారమ్మపాలెం, తదితర గ్రామాలకు వెళ్లాలంటే 20 కిలోమీటర్ల చుట్టూ తిరిగి తుని మీదుగా, పాయకరావుపేట వచ్చి చేరుకోవాల్సి ఉంటుంది.

పెంటకోట, రాజవరం గ్రామాల మధ్య ఉన్న ఉప్పుటేరుపై వంతెన నిర్మాణం చేపట్టితే ఆయా గ్రామాల ప్రజలు రాకపోకలకు ఎంతో అనువుగా ఉంటుంది. నిత్యం ఆయా గ్రామాల మత్స్యకారులు సముద్రంలో చేపల వేటకు వెళ్లేందుకు, వివిధ పనుల నిమిత్తం వెళ్లే ప్రజలు ప్రమాదం అని తెలి సినా కూడా చిన్న తెప్ప(పడవ)ల సహాయంతో ఉప్పుటేరును దాటుకుంటూ ప్రయాణిస్తున్నారు. భారీ వర్షాలు పడితే ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ఉప్పుటేరుపై రాకపోకలు సాగించాల్సిన పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి ఉప్పుటేరుపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు, మత్స్యకారులు కోరుతున్నారు.

వంతెనతో దూరాభారం తగ్గుతుంది



ఉప్పుటేరు అవతల గ్రామా లకు వెళ్లాలంటే 20 కిలోమీ టర్లు చుట్టూ తిరిగి పాయకరా వుపేట, తుని పట్టణాలు మీదుగా వెళ్లాలి. ఉప్పుటేరుపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టితే ప్రయాణం చాలా దగ్గరగా ఉంటుంది. ప్రజల కష్టాలు తీరుతాయి. ప్రభుత్వం దృష్టి సారించి బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి.

– బొలిశెట్టి శ్రీను, పెంటకోట

తక్షణం బ్రిడ్జి నిర్మించాలి



ఉప్పుటేరుపై బ్రిడ్జి నిర్మిస్తే మత్స్యకారులకు తీర ప్రాంతా లకు, మెరైన్ పోలీసు స్టేషన్‌కు వెళ్లడానికి ఎంతో సులువుగా ఉంటుంది. వ్యయ ప్రయా సలకు లోనుకాకుండా ప్రయాణం సాగుతుంది. ప్రభుత్వం స్పందించి ఉప్పుటేరు పై తక్షణం బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి.

– గోసల రమణ, మత్స్యకారుడు, రాజవరం

మాదక ద్రవ్యాలతో భవిష్యత్తు నాశనం



విద్యార్థులతో ప్రమాణం చేయిస్తున్న అడ్డురోడ్డు సీఐ రామకృష్ణ



ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అవగాహన కల్పిస్తున్న యలమంచిలి సీఐ ధనుంజయరావు

ఎస్.రాయవరం: యువత మాదక ద్రవ్యాలకు అల వాటు పడితే జీవితాలు సర్వనాశనం అవుతాయని అడ్డురోడ్డు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ హెచ్చరిం చారు. జిల్లా పోలీస్ అధికారుల ఆదేశాలు మేరకు అడ్డు రోడ్డు గాయత్రీ, ఎస్.రాయవరంలో వినయ్ కళాశాలలో సోమవారం సంకల్పం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో యువత వ్యసనా లకు బానిసలుగా మారుతున్నారన్నారు. వాటి జోలికి వెళ్లద్దని హెచ్చరించారు. మాదక ద్రవ్యాలు జోలికి వెళ్లబోమంటూ విద్యార్థులతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో ఎస్.రాయవరం ఎస్ఐ విభీషణరావు, తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు బానిసలు కావద్దు

యలమంచిలి రూరల్: కెరీర్‌పై ఎన్నో ఆశలతో కళా శాలలకు వెళ్తున్న విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసలు కావొద్దని యలమంచిలి సీఐ ఎస్.ధనుం జయరావు సూచించారు. సోమవారం పట్టణ పరి ధిలో పలు ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళా శాలల్లో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాలతో విద్యా ర్థులకు మాదక ద్రవ్యాలు, ఇతర మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలను వివరిం చారు. మత్తు పదార్థాల వాడకం, అమ్మకం, రవా ణాపై యువత, విద్యార్థులు పోలీసులకు సహకరిం చాలని కోరారు. మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారాన్ని 9392918196 నంబరుకు కాల్ చేసి గానీ, వాట్సాప్ ద్వారా గానీ తెలియజేయాల న్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలను వీడియో డాక్యు మెంట ప్రదర్శించి అవగాహన కల్పించారు. సైబర్ నేరాలు బాగా పెరిగిపోయాయని, ఎట్టి పరిస్థితు ల్లోనూ బ్యాంకు ఖాతాలు, యూపీఐ, వ్యక్తిగత సమాచారాన్ని అపరిచిత వ్యక్తులకు చెప్పవద్ద న్నారు. అనంతరం విద్యార్థులతో మాదకద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. ప్రభుత్వ, ఉషోదయ జూనియర్ కళాశాలలు, కొక్కి రాపల్లి బీఆర్ అంబేడ్కర్ బాలికల గురుకుల జూని యర్ కళాశాలల్లో నిర్వహించిన ఈ కార్యక్రమాల్లో యలమంచిలి పట్టణ, రూరల్ ఎస్‌ఐలు కె.సావిత్రి, ఎం.ఉపేంద్ర, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సి పాల్ ఎం.విజయ్‌కుమార్, అధ్యాపకులు బి.కా మేశ్వర్రావు, బి.చక్రదర్, మహిళా పోలీసు కె.అరుణ పాల్గొన్నారు.

మునగపాక: మండలంలోని పాటిపల్లి మోడల్ స్కూల్‌తో పాటు కేజీబీవీలో సంకల్పం కార్యక్రమం నిర్వహించారు. మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థా లను మునగపాక ఎస్ఐ పి.ప్రసాదరావు వివరిం చారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపా ధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నక్కపల్లి: స్థానిక గురుకుల పాఠశాలలో మత్తు పదా ర్థాలు, మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై నక్క పల్లి సీఐ కుమార స్వామి అవగాహన కల్పించారు. బాగా చదువుకుని మంచి ఉన్నత విద్యావంతులు కావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో ఎస్ఐ సన్నిబాబు, ప్రిన్సిపాల్ సుగుణ పాల్గొ న్నారు.

చిత్ర లేఖనంతో సృజనాత్మకతకు పదును



ప్రశంసా పత్రాలతో విద్యార్థులు

కోటవురట్ల: చిత్ర లేఖనం పోటీలు విద్యార్థుల్లో సృజ నాత్మకతను వెలికి తీస్తాయని నర్సీపట్నం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ మారుతీ కృష్ణ అన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 7, 8 తరగతుల విద్యా ర్థులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం చిత్ర లేఖనం పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఉత్సా హంగా పాల్గొని తమలోని ప్రతిభను చూపారు. డాక్టర్ మారుతీ కృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు చిన్న తనం నుంచి విద్యతో పాటు మెదడుకు పదును పెట్టే జిజ్ఞాసను పెంచే కార్యక్రమాల్లో పాల్గొనాలన్నారు. మంచి నడవడిక ఉంటే జీవితంలో ఉన్నత శిఖరా లను చేరుకోవచ్చన్నారు. లక్ష్యం ఉంటే పట్టుదలతో సాధించవచ్చని చెప్పారు. అనంతరం విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం లక్ష్మి, ఉపాధ్యాయులు నారాయణరెడ్డి, శ్రీనివాసరావు, డేవిడ్, లయన్స్ క్లబ్ కో ఆర్డినేటర్ ఎంఎస్ఎస్ మూర్తి, సభ్యులు మహేష్, రఘురాం పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్ పోటీలకు ఎంపిక



స్విమ్మింగ్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

మునగపాక: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని స్థానిక డావెన్సీ ఇంటర్నేషనల్ స్కూల్ కరస్పాండెంట్ కర్రి సుందరయ్య కోరారు. మండలం లోని తిమ్మరాజుపేట డావెన్సీ అంతర్జాతీయ పాఠశా లలో నిర్వహించిన జిల్లా స్థాయి స్విమింగ్ టోర్నమెం ట్‌లో పాల్గొని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకా రులను సోమవారం అభినందించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ స్విమ్మింగ్‌లో ప్రతిభ చూపడం ద్వారా ఉజ్వల భవిష్యత్ సొంతమవుతుంద న్నారు. జిల్లా స్థాయిలో సత్తాచాటిన విద్యార్థులు విశా ఖలో డిసెంబర్ 7, 8 తేదీల్లో జరిగే రాష్ట్రస్థాయి పోటీ లకు ఎంపికయ్యారన్నారు. గ్రూపు త్రీ విభాగంలో గొర్లి చోహానరావు, హేమ ప్రభాష్, ఎస్.చరణ్, కె.పు నీత్, బాలికల విభాగంలో ఐ.రాణి, బి,అవని, డి.మనస్వి, గ్రూపు టూ విభాగంలో పి.సాయి రణధీర్, జయదీప్ సాహిల్, ఎంఎస్ కార్తీక, జి.తరుణ్, తేజ స్వరూప్, బాలికల విభాగంలో ఐ.వె ష్ణవి లాస్య, తేజ తదితరులు ఎంపికయ్యారని తెలిపారు. జిల్లా స్విమ్మింగ్ అసోసియేషన్ కార్యదర్శి సీహెచ్ దేముడు ఆధ్వర్యంలో ఈ పోటీలు జరిగాయి.

14 నుంచి జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

రాంబిల్లి(యలమంచిలి): దిమిలి శాఖా గ్రంథాలయం లో ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకు జాతీయ గ్రం థాలయ వారోత్సవాలు నిర్వహించనున్నట్టు గ్రంథా లయాధికారి ఎస్.శకుంతలాదేవి సోమవారం తెలి పారు. 14న బాలల దినోత్సవం, నెహ్రూ జయంతి సందర్భంగా జాతీయ పతాకావిష్కరణ, 1 నుంచి 7వ తరగతి విద్యార్థులకు మీకు నచ్చిన వేషధారణ పోటీలు, గ్రంథాలయాలు–ఉపయోగాలు, సెల్‌ఫోన్ల వల్ల నష్టాలపై సీనియర్స్, జూనియర్స్ విభాగంలో వ్యాసరచన పోటీలు జరుగుతాయన్నారు. 15న 8, 9, 10 తరగతుల విద్యార్థులకు క్విజ్ పోటీలు, 16న గ్రం థాలయ ఉద్యమానికి కృషి చేసిన డాక్టర్ ఎస్.ఆర్ రం గరాజన్, పాతూరి నాగభూషణం, అయ్యంకి వెంకట రమణయ్య, గాడిచర్ల హరిసర్వోత్తమరావు వంటి నాయకులు సంస్మరణ సభ పురస్కరించుకొని సీని యర్స్, జూనియర్స్ విభాగంలో పాటల పోటీలు నిర్వహిస్తామన్నారు. 17 పుస్తక ప్రదర్శన, సభ్యత్వ స్వీకరణ, పవర్ క్రాఫ్ట్, 18న చిత్రలేఖనం సీనియర్స్, జూనియర్స్‌కు, 19న మహిళా దినోత్సవం సందర్భం గా సీనియర్స్, జూనియర్స్ విభాగంలో ముగ్గుల పోటీలు, 20న ముగింపు సభలో విజేతలకు బహుమ తుల ప్రదానం చేస్తామని పేర్కొన్నారు.

గోకులపాడులో అభివృద్ధి పనులు ప్రారంభం



పనులకు భూమి పూజ చేస్తున్న సర్పంచ్ సత్యనారాయణ, తదితరులు

ఎస్.రాయవరం: గోకులపాడు గ్రామంలో అభివృద్ధి పనులకు రూ.28 లక్షలు కేటాయించినట్టు సర్పంచ్ కర్రి సత్యనారాయణ తెలిపారు. గ్రామంలో డ్రైనేజీ, సీసీ రోడ్డు, కల్వర్టుల నిర్మాణం చేపట్టేందుకు సోమవారం భూమి పూజ చేశారు. ఇందులో పం చాయతీ సాధారణ నిధుల నుంచి రూ.10 లక్షలు, 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి రూ.15 లక్షలు, జిల్లా పరిషత్ నుంచి రూ. 3 లక్షల చొప్పున కేటా యించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నాగంబోయిన ఉమ, వైఎస్సార్ సీపీ నాయకులు నాగంబోయిన శ్రీనివాసరావు, అద్దేపల్లి బొజ్జన్న, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న సీపీఎం ప్రజా పోరు



అచ్యుతాపురంలో సీపీఎం ప్రజాపోరు

అచ్యుతాపురం: అచ్యుతాపురంలో సీపీఎం ప్రజా పోరు కొనసాగుతోంది. ఇందులో భాగంగా సోమవారం కూరగాయల సంత వద్ద ప్రభుత్వాల వైఫల్యాలు, ప్రజల ఇబ్బందుల గురించి నినందిం చారు. స్థానికులకు సీపీఎం ప్రజా పోరు ఆవశ్యకత, లక్ష్యాలను వివరిస్తూ రూపొందించిన కర పత్రాలను పంపిణీ చేశారు. సీపీఎం మం డల కన్వీనర్ ఆర్. రాము, పార్టీ నాయ కులు కె.సోమునాయుడు, చింతకాయల శివాజీ, గొర్లె తరుణ్, కేశవ్, బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

అభిజిత్ పరిశ్రమను వెంటనే తెరిపించాలి

అచ్యుతాపురం: అభిజిత్ పరిశ్రమను వెంటనే తెరిపించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం జరిగినలో నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే విజయ్‌కు మార్ కంపెనీని తెరిపించేస్తున్నట్టు చేసిన ప్రకటనను కూడా యాజమాన్యం పట్టించుకోలేదన్నారు. 1000 మంది కార్మిక కుటుంబాల మనుగడకు సంబంధిం చిన అంశంపై అభిజిత్ యాజమాన్యం తక్షణమే స్పందించాలన్నారు. ఈ కార్యక్ర మంలో యూనియన్ నాయకుడు ఆర్.రాము, అభిజిత్ కార్మికులు పాల్గొన్నారు.

శైవ క్షేత్రాలకు పోటెత్తిన భక్తులు



ఉమాధర్మలింగేశ్వరస్వామి గర్భగుడిలో కుంకుమ పూజల్లో పాల్గొన్న భక్తులు



పంచదార్ల పుణ్యక్షేత్రంలో స్నానమాచరించేందుకు బారులు తీరిన భక్తులు

రాంబిల్లి(యలమంచిలి): కార్తీక మాసం రెండో సోమవారం శైవక్షేత్రాలు భక్తులతో కిటకిటలా డాయి. హరహర మహాదేవ శంభోశంకర అంటూ భక్తులు పరమేశ్వరుడ్ని దర్శించుకున్నారు. పం చదార్ల ఉమాధర్మలింగేశ్వరుని ఆలయానికి కార్తీక మాసం రెండో సోమవారం భక్తులు పోటెత్తారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి రాధామాధవ స్వామి ఆలయం వద్ద ఉన్న పంచదార్లలో ఆకాశ ధార పెద్ద ధారలో భక్తులు క్యూలో నిల్చుని స్నాన మాచరించారు. అనంతరం ఫణిగిరి కొండపై ఉన్న ఉమాధర్మలింగేశ్వర స్వామిని దర్శించుకున్నారు. గర్భగుడిలో జరిగిన సామూహిక కుంకుమ పూజల్లో దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ధ్వజ స్తంభం వద్ద మహిళలు కార్తీక దీపాలు వెలగిం చారు. ఆలయం బయట సుబ్రహ్మణ్యస్వామికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. క్షేత్రంలో ఉన్న కాశీవిశ్వేశ్వరుడు, లలితా సహస్రలింగేశ్వరుడు, ద్విముఖ కల్యాణ వినాయకుని ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ ఈవో సాం బశివరావు, రాంబిల్లి పోలీసులు భక్తులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశారు.

మునగపాక: మండలంలోని పలు శివాలయాలు సోమవారం శివనామస్మరణతో మార్మోగాయి. నాగులాపల్లి, వాడ్రాపల్లి, గణపర్తి, మునగపాక లిం గరాయి ఆలయాలకు భక్తులు పోటెత్తారు. మున గపాకలోని సాంబశివుడిని వైఎస్సార్‌సీపీ అనకాపల్లి జిల్లా మాజీ అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ దర్శించు కొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ బూడిద శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకున్నారు.



వాడ్రాపల్లిలోని శివలింగానికి పూజలు చేస్తున్న భక్తులు



మునగపాకలోని సాంబశివుడిని దర్శించుకుంటున్న వైఎస్సార్‌సీపీ జిల్లా మాజీ అధ్యక్షుడు ప్రసాద్



కోటవురట్ల శివాలయంలో భక్తుల తాకిడి



పాటిమీద శివాలయంలో అభిషేకంలో పాల్గొన్న భక్తులు



పెదఉప్పలంలో పూజలందుకున్న బ్రహ్మలింగేశ్వరస్వామి

మార్మోగిన శివాలయాలు

కోటవురట్ల: కార్తీక మాసం రెండో సోమవారం సం దర్భంగా శివాలయాలు భక్తులతో పోటెత్తాయి. భక్తులు వేకువ జాము నుంచి వరాహనదిలో స్నానాలు ఆచరించి ఆలయాలను సందర్శించారు. శివునికి క్షీరాభిషేకాలు నిర్వహించారు. కోటవుర ట్లలోని శ్రీ ఉమారామలింగేశ్వరస్వామి ఆలయం, చినలింగాపురంలోని శ్రీ దుర్గా మల్లేశ్వర అయ్యప్ప ఆలయం, యండపల్లి శివారు శ్రీ ఆత్మలింగేశ్వర స్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడాయి.

నక్కపల్లి: మండలంలో ఉపమాక లక్ష్మణేశ్వరాల యం, గొడిచర్లలో శేషలింగేశ్వరాలయం, అమలా పురం శివారు పాటిమీద, ఒడ్డిమెట్టలో అన్నపూర్ణా సమేత కాశీవిశ్వేరాలయాలకు భక్తులు తరలివ చ్చారు. వేకువ జామునే ఉపమాక బందర సరస్సు లోను, బావుల వద్ద పుణ్యస్నానమాచరించి పరమే శ్వరుడ్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా శివా లయాల్లో మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషే కాలు నిర్వహించారు.

ఎస్.రాయవరం: మండల కేంద్రం ఎస్.రాయవరం లోని బుర్రేశ్వరస్వామి, పెదఉప్పలం బ్రహ్మలింగేశ్వ రస్వామి, పెదగుమ్ములూరు ఉమాలింగేశ్వర స్వామి, సర్వసిద్ధిలోని సిద్ధిలింగేశ్వరస్వామి, పెనుగొల్లు, వేమగిరి కాశీవిశ్వేశ్వరస్వామి తదితర శివాలయాల్లో ప్రత్యేక పూజలు ,అభిషేకాలు నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున ఆలయాల్లో దీపారాధన చేశారు.

కుష్టు వ్యాధిపై అవగాహన అవసరం



హరిపాలెం పీహెచ్‌సీలో మాట్లాడుతున్న ప్రియదాత్రి

అచ్యుతాపురం: కుష్టు వ్యాధి పట్ల అవగాహన అవసరమని అనకాపల్లి కుష్టు వ్యాధి నివారణ అధికారి ప్రియ దాత్రి అన్నారు. హరిపాలెం పీహెచ్‌సీలో సోమవారం జరిగిన కుష్టు వ్యాధిపై అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లా డారు. కుష్టుపై ఎటువంటి అనుమానం వచ్చినా వైద్యుల్ని సంప్రదించాలని సూచించారు. ఆరోగ్య విస్తరణ అధికారిణి శ్రీనివాస్, రాజబాబు, మహేశ్, నాగే శ్వరరావు, లక్ష్మణ్, సన్యాసిరావు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులకు భూమి పూజ

మునగపాక: పాటిపల్లిలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయం సమీపంలో నిర్మించ నున్న సీసీ రోడ్డు పనులకు కూటమి నాయకులు ఆడారి గోవింద, మొల్లేటి సత్యనా రాయణ సోమ వారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా రహదారులు, కాలువలను అభివృద్ధి చేసు కునే అవ కాశం కలిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీల నాయకులు ఆడారి అబ్బాయి నాయు డు, భాస్కర్, భీశెట్టి జోగినాయుడు, కొయిలాడ లక్ష్మణరావు పాల్గొన్నారు.

తిమ్మరాజుపేటలో నేడు రెవెన్యూ సదస్సు

మునగపాక: మండలంలోని తిమ్మరాజుపేటలో మంగళవారం రెవెన్యూ సదస్సు జరుగుతుందని తహసీల్దార్ ఎస్.ఆదిమహేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. సచి వాలయ ప్రాంగణంలోని ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగే సదస్సును రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.